వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 12 డిసెంబర్ 2023

# కార్తీక చివరి సోమవారం శివాలయాలలో ప్రత్యేక పూజలు



రాజుపాళెం,డిశంబరు11,ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామగ్రామానా కార్తీక చివరి సోమవారం శివాల యాలు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలతో భక్తులతో కిటకిటలాడాయి. వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రీభీమ లింగేశ్వరస్వామిఆలయంలో దక్షిణామూర్తిగా కొలు వైన పార్వతీదేవి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్షేత్రంలో శ్రీసంజీవ రాయస్వామి, శ్రీచెన్నకేశవస్వామి ఆల యాలలో కూడా కార్తీకమాసం శివకేశవులను పూజించుటకు ప్రత్యేకత ఉన్నందున భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. శివాలయాలలో తెల్లవారి జామునుండి అభిషేకాలు,ప్రత్యేక పూజలుచేసి శివనామస్వరంతో మారు మ్రోగినది. రాత్రికి పలుగ్రామలలో శివాలయాలలో జాగరణలు భక్తితో భజనలు నిర్వహించారు.

# శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

ముద్దనూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త

కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని సోమవారం ముద్ద నూరులోని శివాలయం నందు మునెయ్య కోన యందు అధికసంఖ్యలో భక్తులు, మహిళలు హాజరై స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. నాలుగవ సోమవారం సందర్భంగా ఆయా ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి హాజ రైన భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో మండలంలోని శివాల యాలు శివనామ స్మరణతో మారు మొగాయి. శివాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే

# జగన్ మళ్లీ సీఎం కావాలి



కడప డిసెంబర్ 11, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వం లో సంక్షేమ పథకాల క్యాలండర్ ను రూపొందించి ప్రజల చెంతకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అన్నారు. సోమవారం స్థానిక నగరాజుపేట 36 వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ రఫీ, అగాడి వీధి వద్ద, 22/2 డివిజన్ పరిధిలో కార్పొరేటర్ ఇంచార్జీ ఇ. రామ చంద్రయ్య ఆధ్వర్యంలో మారుతీ నగర్, మృత్యుంజయకుంటల్లో "ఆంధ్ర ప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటేలి" అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి చెందాలంటే, మళ్ళీ జగన్ ప్రభుత్వం రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందించడం జరిగిందని ఇలా గత ఏ ప్రభుత్వాలలో ఏ ముఖ్యమంత్రి లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. మాటతప్పం మడమ తిప్పం, నేను విన్నాను నేను ఉన్నాను, అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమం అంతే ముఖ్యమని సిద్ధాంతాలతో పరిపాలన చేశారని అన్నారు. పేద ప్రజల కొరకు రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా, ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, నాడు నేడు ఆరోగ్యం, ఫీజు రియంబర్స్మెంట్, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, పెన్షన్ కానుక, ఇండ్ల నిర్మాణం, సచివాలయం వాలంటీర్లు, జల యజ్ఞం, జగనన్న భూహక్కు, భూ రక్ష తదితర ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిం చడం జరిగిందని ప్రజలందరూ జగనన్న వైపే ఉండాలని ఆశీర్వదించాలని అన్నారు. జగనన్న మళ్లీ ముఖ్య మంత్రిగా ఉంటే మరిన్ని ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అందించడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే భారత దేశ చరిత్రలో ఎన్నడూ ఎరుగని జనరంజక పాలన జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రస్తుతం వరకు అందించిన సంక్షేమ పథకాలు, అభి వృద్ధి కార్యక్రమాలను వివరించారు. జగనన్న ఉంటేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు అని అన్నారు. పేదలు గెలిచే వరకు వారి జీవితాలు బాగు పడే వరకు ఈ యుద్ధం సాగుతూనే ఉంటుందని అన్నారు. మహిళా సాధికా రత మహిళా సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధా న్యతను, విద్య ఆరోగ్యం సామాజిక రంగ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ పురోగతిని ప్రపంచ బ్యాంక్ ప్రసంశిం చిందని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజలను విస్మరించి వారి ఇష్టారాజ్యంగా పాలన చేయడం జరిగిందని అన్నారు. జగనన్న ప్రభుత్వం లో సంక్షేమ పథకాల క్యాలండర్‌ను రూపొందించి ప్రజల చెంతకు సంక్షేమ పథకాలను అందించడం జరుగు తోందని అన్నారు. కరోనా సమయంలో గత ప్రభుత్వ నాయకులు ఎవరు కూడా ప్రజల అందుబాటులో లేరని జగనన్న ప్రభు త్వంలో ప్రతి నాయకుడు ప్రజల చెంతనే ఉండి సహాయ సలహాకారాలు అందించడం జరిగిందని అన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని ఆదరించాలని ఆశీర్వదించాలని మరి ముఖ్య మంత్రిగా చేసుకోవాలని అన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అన్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీని, "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు రావాలి" అన్న బుక్ లెట్‌లను ఆవిష్కరించారు. అనంతరం సమీపంలోని చిన్న పిల్లల పార్క్‌ను సందర్శించి ఆట పరికరా లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 36 వ డివిజన్ కార్పొరేటర్ రఫీ, 22 డివిజన్ కార్పొరేటర్ ఇంచార్జీ ఇ.రామ చంద్రయ్య, కార్పొరేటర్స్ షేక్ మహమ్మద్ షఫీ, అలీ అక్బర్, కమాల్ బాషా, చెన్నయ్య, హరూన్ బాబు, నాయకులు నరపు రెడ్డి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి,రామకృష్ణ, దానం, గౌస్, రిజ్వాన్, పవర్ అల్తాఫ్, చిన్న షబ్బీర్, అరీఫ్, మౌలాలి, నాయకురాళ్లు టి వి సుబ్బమ్మ, ఉమ, ఇతర నాయకులు, నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువై

# మెరుగైన సేవలందిస్తాం



రాయచోటి,డిసెంబర్11, ప్రభాత వార్త

### ఆంధ్రప్రదేశ్ డిజిపి రాజేంద్రనాథ రెడ్డి

ప్రజలకు మరింత చేరువై వారికి మెరుగైన సేవలను అందిస్తామని ఆంధ్ర ప్రదేశ్ డిజిపి రాజేంద్రనాథ రెడ్డి అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయ చోటి డిఎస్పీ కార్యాలయాన్ని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కర్నూలు డిఐజి సెంథిల్ కుమార్, కలెక్టర్ గిరిష పియస్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డితో కలసి వారు ప్రారంభించారు. ముందుగా ఆయన పోలీసు కమాండో గౌరవ వంద నం స్వీకరించారు. తర్వాత పోలీసు సిబ్బంది ఇతరులకు పుష్ప బుక్కేలతో పాటు శాలువాలతో సన్మానించి వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు నిర్మాణాలను వేగంగా పూర్తయ్యేందుకు సహకరించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం మీడియా సమావేశం వారు మాట్లాడుతూ చట్టాన్ని అతిక్రమించి నేరాలకు, అక్రమాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతం గా, చట్టబద్ధంగా తాము పని చేస్తున్నామని మాకు అన్ని రాజకీయ పార్టీలు సమానమేనని ఏ పార్టీ పట్ల వివక్షత చూపమని స్పష్టం చేశారు. ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలో జరిగిన ఓ సంఘటన పట్ల పూర్తిగా విచారణ చేపట్టా మని దోషులు ఎవ్వరైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతరంగా ఏర్పడిన జిల్లాలో పోలీసు సిబ్బంది కొరత లేకుండా సన్నహాలు చేస్తున్నామని వివరించారు. త్వరలోనే పోలీసు నియామకాలు చేపట్టి పోలీసు సిబ్బంది కొరత లేకుండా చేస్తామని తెలిపారు. గతంతో పోలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా నేరాల సంఖ్య తగ్గుమొఖం పట్టిందని తెలియజేశారు. దిశ యాప్ సుమారు ఒక కోటి యాభై లక్షల మంది తమ సెల్ ఫోన్‌లో నమోదు చేసుకున్నారని తెలిపారు. దీని ద్వారా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై క్షనికాకాలంలోనే సమాచారం అందుతుందని అలాంటి కామాందులు,ఆకతాయిలకు దండన తప్పదని హెచ్చరిం చారు. ఇటీవల కాలంలో అవగాహన లోపంతో కుటుంబ సభ్యులకు తగిన రీతిలో కౌన్సి లింగ్ ఇచ్చి వారి కాపురాలు సజావుగా సాగేందుకు పోలీసులు కృషి చేస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా డిజిపి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని

# దళితులు అభివృద్ధి చెందాలి



రాయచోటి,డిసెంబర్11, ప్రభాత వార్త :

### జిల్లా కలెక్టర్ గిరీష పియస్

దళితుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ గిరిష పియస్ అన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా షెడ్యూల్ కులాల కార్పోరేషన్ ఆధ్వర్యంలో జగనన్న దళిత సం పూర్ణ భూ హక్కు పథకం క్రింద 453 ఎస్సీ మహిళా రైతులకు ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులుతో కలిసి సంపూర్ణ భూ హక్కు పత్రాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కొను గోలు పథకం క్రింద భూములు ఇచ్చిన ఎస్సీ లబ్ధిదారులకు పూర్తి భూ యాజమాన్య హక్కు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న దళిత భూహక్కు పథకం ప్రారంభించి అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లా నందు 453 మంది షెడ్యూల్లు కులాల రైతులకు 567.50 ఎకరాలకు గాను రూ.193.57లక్షలను మంజూరు చేసి ఎస్సీ మహిళా లబ్ధిదారులకు తనఖా నుండి విడుదల చేసి వారికి లబ్ధి చేకూర్చడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమమంలో కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ హెచ్ వెంకటసుబ్బయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ, బీహార్ యువకుల దాడి విషయంలో పారదర్శకంగానే విచారణ



కడప క్రైం, డిసెంబరు11 ప్రభాతవార్త

### - ఇరువర్గాలపై కేసు నమోదు
### - విలేకరుల సమావేశంలో డీఎస్పీ

నగరంలోని కోఆపరేటీవ్ కాలనీలో శనివారం రాత్రి ఇంటలిజెన్స్ సీఐ అనిల్ కుమార్‌పై జరిగిన దాడి విషయంలో పోలీసులు పారదర్శకంగానే వ్యవహరించారని డీఎస్పీ ఎండీ షరీఫ్ తెలిపారు. దాడి జరిగిన విషయమై హోటల్‌లో పనిచేసే బీహార్ యువకులను అప్పుడే అదుపులోకి తీసుకొని విచారించామని ఈ పరస్పర దాడుల్లో ఇరువర్గాల వవారికి స్వల్ప గాయాలయ్యాయని ఇరువర్గాలపై కేసు నమోదు చేశామన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం విలేక రుల సమావేశంలో ఈ దాడికి సంబంధించిన వివరాలు తెలిపారు. కోఆపరేటీవ్ కాలనీలో ఇంటలిజెన్స్ సీఐ అనిల్‌కుమార్ నివాసం ఉంటున్నాడని అయితే అదను రాయచోటిలో విధులు నిర్వహిస్తూ కడపకు వస్తూ పోతుంటాడని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి స్థానిక నెహ్రూ పార్కు వద్ద ఉన్న ఓ హోటల్‌లోని యువకులు స్థానికంగా ఉన్న అంగడివద్ద సిగరెట్లు తీసుకుంటున్న వారిపై సీఐ దుర్భాషలాడాడని అంతటితో ఆగక సీఐ ఇంటి నివాసం వద్ద ఉన్న వారితో గొడవపడ్డాడని ఈ గొడవలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత జరిగి తోపులాట జరిగి గాయాలయ్యాయన్నారు. సమాచారం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ, సిబ్బంది వారిని స్టేషన్‌కు పిలిపించి విచారించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై మీడియాతో పాటు ఇతరత్రా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. దాడి జరిగిన వెంటనే సీఐకి సమాచారం రావడంతో అక్కడికి చేరుకొని పరిస్థితి చక్క దిద్దామన్నారు., తమ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు కానీ సంబంధిత పోలీసులకు కానీ ఎవరిపై దాడి జరిగినా అందరికి సమన్యాయం జరిగేలా పోలీసుశాఖ పనిచేస్తుందన్నారు. దీనిపై కొందరు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ప్రజలు ఇలాంటివి నమ్మ వద్దన్నారు. వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశంతో

# ఖంగుతిన్న కాపుపల్లె నాయకులు

రాజంపేట డిసెంబర్ 11 ప్రభాతవార్త:

### కోట్లాది రూపాయల బినామీల ఆదాయానికి గండి?
### కాపాడుకునేందుకు కాళ్ళావేళ్ళ పడిన బినామీదారులు

మంగంపేట డేంజర్ జోన్ బాదితులు,ఆర్.ఆర్. 5కు సోమవారం జరగాల్సిన ప్లాట్ల లాటరీకి కాస్త సమయం వచ్చి ఊరటల లభించింది. సోమవారం లాటరీ పద్ధతి ద్వారా డేంజర్ జోన్ బాదితులకు ప్లాట్లను పంచాలనీ ఉద్దేశంతో సోమ వారం కలెక్టర్ పి.ఎస్.గిరీష్ మంగంపేట కాపుపల్లెకు చేరుకున్నారు. గ్రామస్థులు ఆంజనేయ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ లాటరీ ప్రకారం ప్లాట్లు తీసుకోవాలని లేదంటే పక్కా పరిశీలనలు చేపట్టాల్సి వస్తుందని కఠినమైన ఆదేశాలు జారీచేశారు. దీంతో ఎక్కడ కష్టాలు ఇబ్బందులు ఎదురవుతాయోనని కొంత సమయం పాటు ఖంగుతినే పరిస్థితి కాపుపల్లె నాయకులలో ఏర్పడింది.కలెక్టర్ ఆదేశించిన కఠినమైన ఆదేశాలతో బినామీ పేర్లతో పొందే అధికశాతం ప్లాట్లు కోట్లాది రూపాయలు ఆదాయానికి ఎక్కడ గండి పడుతుందోనని కొద్దిసేపు గ్రామ స్థాయకుల గుండెలో గుబులు మొదలైంది. ఇదే జరిగితే కోట్లాది రూపాయల బినామీల ఆదాయాలకు గండి పడడమేకాకుండా ఇంతకాలం గ్రామస్థులకు తెలియకుండా గోప్యంగా వుంచుకొన్నా అవినీతి ఎక్కడ బయిటపడుతుందోనని గడగడలాడక తప్పలేదు.ఇంత కాలం ముద్దుగా గోప్యంగా కాపాడుకొన్న బినామీల ఆదాయం కోసం సెగలు పొగలుగా వున్న విబేదాలు క్షణాలలో మటుమయ్యాయి. దీంతో చేసేదేమిలేక ఇంతకాలం గొప్పలు చెప్పుకొంటూ పైరవీలు చేస్తున్న గ్రామంలోని చోటా నాయకులు కలెక్టర్ వద్ద కాళ్ళ బేరానికి వచ్చారు.పంతాలు పట్టింపులు వద్దు అందరం సర్దుకొని ప్లాట్ల వివాదాన్ని సరిచేసుకుంటామని కొంత సమయం ఇస్తే లాటరీ లేకుండానే సర్దుకొంటామని కలెక్టర్‌ను బ్రతిమలాడుకొన్నారు. నాయకులైతే స్థలాలు మాకు అక్కడొద్దు,ఇక్కడొద్దు అంటూ ప్రతీకారాలు చేస్తున్నారో, వారే ఇప్పుడు చివరకు మేమువెళతాం మీరు ఎక్కడ చెబితే అక్కడ,ప్లాట్లు ఇస్తే అదీ తీసుకొంటామని కలెక్టర్ ఎదుట కాళ్ళావేళ్ళా పడి బ్రతిమలాడడం చూస్తుంటే మంగంపేట వాసులు అవాక్కై వేలేసుకున్నారు. దేవునికైనా దెబ్బే గురువు అన్న చందంగా వీరు ఎత్తుగడలు వేసి పొందాలనుకొన్న బినామీల గుట్టు రట్టు కాకుండా వుండేందుకు పెదవి విప్పకుండా తలలాడించి తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరించారు.ఈ ఒప్పందానికి కూడా కేవలం కలెక్టర్ కొన్ని గంటలు మాత్రమే సమయం ఇచ్చాక కనికరించారు. ఇంతకాలం ఒక నాయకుని కోసం వ్యతిరేకించిన మరోవర్గం నాయ కులు వేసిన ఎత్తుగడలు నీరుగారిపోయాయి.ఆబడా గ్రామ నాయకుడు పరిస్థితి అక్కడ పిల్లిలా తయారైంది. ఈ పిల్లికి గంటకట్టాలనుకొన్న ఎలుకలన్నీ పిల్లి లాంటి చిన్న పాటి అరుపుకే ఎటుపడితే అటు పరుగులు తీసిదాక్కున్నాయన్నట్లు వ్యతిరేక వర్గం వారి పరిస్థితి తయారైంది. దీంతో గ్రామస్థాయి బడానాయకుడు ఆదిలో ఏదైతే అనుకున్నాడో అదే నెరవేరింది.

## ఘనంగా వీరభద్రస్వామి ఆలయ

# పశ్చిమ రాజగోపురం ప్రారంభం

### - రూ.1.58కోట్ల నిధులతో నిర్మించిన రాజగోపురం శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే

రాయచోటి రూరల్, డిసెంబరు11 ప్రభాతవార్త

దక్షిణ కాశీగా పేరొందిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ పశ్చిమ రాజగోపురం ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో ఐదంస్తుల పశ్చిమ రాజగోపురం మరియు సాలహారం నిర్మాణానికి రూ.1.58 కోట్ల నిదులు మంజూరయ్యాయి. ఆ పనులు పూర్తి కావడంతో శుక్రవారం నుంచి ఆదివారం వరకు ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులు రాజగోపుర ప్రారంభ పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సాలహారం నిర్మాణ శిలాఫలకాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ, ఈవో రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్‌ఛైర్మన్ దశరథ రామిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో నిత్యం పూజలు విశేష సేవలు ఎనిర్వహించడం ఆలయ అభివృద్ధితో వీరభద్రుని ఖ్యాతిని మరింత పెంపొందించేలా కృషి చేద్దామన్నారు. భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి కరుణా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉందామని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు.



### ఎమ్మెల్యేకి ఘన సత్కారం

ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ ఈవో రమణారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దశరథరామిరెడ్డిల ఆధ్వర్యంలో వేదపండితులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖాధికారి విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, కమిటీ సభ్యులు నాగభూషణం, సీఎం శివశరణ్, లక్ష్మీపతి, సురేష్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్, సాదక్ అలీ, డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకటరామిరెడ్డి, , ఆసీఫ్, అలీఖాన్, ఫయాజ్ అహ్మద్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, పొదలపల్లె గోపాల్‌రెడ్డి, వేలపాటి వెంకటేష్, నాసీర్, హజరత్ ఖాదర్‌వలీ, నిక్కి, దేవేంద్ర, ఏవీ రమణ, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, వాటర్ షెడ్ ఇంజినీర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు వస్తారు... రాష్ట్రాన్ని గాడిన పెడతారు.. 2లో

2లో

## బ్రహ్మంగారి గుడిలో వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన వీరబ్రహ్మం గారి దేవాలయంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతోకాలం నుండి బ్రహ్మంగారి గుడిలో మొక్కులు చెల్లించుకోవాలని చిరకాల కోరిక ఉండేదని, ఎట్టకేలకు నేటితో ఆ పూజా కార య్రక్రమాలు సవ్యంగా జరిగాయని ధ్వజారెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రామిరెడ్డి ధ్వజారెడ్డితో పాటు వెంకటరెడ్డిపల్లె సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, దొమ్మ రాజు సుబ్రమణ్యంరాజు, బత్తల సుబ్రమణ్యం, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి కోడూరు మండలానికి చెందిన వైసిపి

## రాజంపేటలో దివ్యాంగుల దినోత్సవం



రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త

దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట పట్టణం మన్నూరు హైస్కూల్‌వద్ద ఉన్న భవిత సెంటర్‌లోని దివ్యాంగులకు వాసవి సహృదయ సేవాట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ట్రస్టు ప్రతినిధి శరత్ ఆధ్వర్యంలో ఎంఇఒలు రఘునాథ్‌రాజు, సుబ్బరాయుడు, ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, ఐఇఆర్‌పిలు నాగమణి, మాధవి, భానుప్రకాష్‌లు విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

## నేడు అయ్యప్పస్వామి గ్రామోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 11, ప్రభాతవార్త:

పట్టణంలోని పెన్నానది తీరం నందు వెలసిన శ్రీఅయ్యప్పస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు అయ్యప్ప గుడి వద్ద నుండి అమ్మవారిశాల వీధి, బంగారు అంగళ్లబజార్, దర్గాబజార్, సుందరాచార్యుల వీధి, గాంధీరోడ్డు, హోమస్‌పేట, శివాలయంవీధి, లైట్‌పాలెం సర్కిల్, వెదుర్లబజార్, గౌరమ్మకట్ట వీధి మీదుగా తిరిగి అయ్యప్పస్వామి గుడి చేరునని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కేరళవాయిద్యాలు, చెక్కభజన, కోలాటం కలదని పేర్కొన్నారు. కావున కార్యక్రమంలో పట్టణంలోని మాలధారణ చేసిన అయ్యప్పస్వాములు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా వన భోజన కార్యక్రమం



కడప వైద్యవిభాగం, డిసెంబరు 11, ప్రభాతవార్త

పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా చింతకొమ్మదిన్నె పీఎస్ ఎదురుగా మామిడి తోటలో బాలి శెట్టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్తీక మాసం లో విశిష్ట సంప్రదాయంగా ఉన్న శివలింగంకు ప్రత్యేక అభిషేకం చేయిం చి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాజకీయాల పార్టీల కు అతీతంగా పెద్దఎత్తున బలిజ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఎవరఅనే పరిస్థితుల్లో బలిజ సోదరులు ఉన్నారని బలిజ సోదరులు పరిచయం చేసుకునే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## హరిహరాదుల ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

రామాపురం, డిసెంబరు11 ప్రభాతవార్త:

కార్తీక సోమవారం సందర్భంగా రామాపురం హరిహరాదుల ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. దేవుడి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈయన వెంట జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వడ్డెర సంఘం డైరెక్టర్ ఆంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, యువజన విభాగం సూరం వెంకట సుబ్బారెడ్డి, సత్యా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు డయల్ యువర్ డిఎం

ప్రొద్దుటూరు డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రయాణికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రొద్దుటూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రయాణికులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల వల్ల ఎలాంటి అసౌకర్యం కానీ సమస్యలు కాని తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.సేల్ నెం:9959225777

## కార్తీక మాసం రోజున నిరాశ్రయులకు అన్నదానం

కడప కార్పొరేషన్, డిసెంబరు11 ప్రభాతవార్త

కార్తీక మాసంలో నిరాశ్రయులకు అన్నదానం చేయడం పుణ్య కార్యమని సాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. 4వ కార్తీక సోమవారం కడప ఓల్డ్ రిమ్స్‌లోని ఆధరణ నిరాశ్రయం వసతి గృహంలో కడప తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ, శ్రీ సూర్య డెవలపర్స్ అధినేత కంచి సురేంద్రనాథ్(సూరి)ల సహకారంతో పేదలకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ3 సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహాశివునికి ప్రీతికరమైన మాసం కార్తీక మాసంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం పూర్వజన్మ పుణ్యఫలమన్నారు. కార్తీక మాసంలో దానదర్మాలు చేయడం వల్ల పరమ శివుని అనుగ్రహం పొంది పుణ్యఫలం దక్కుతుందన్నారు. అన్నప్రసాద కార్యక్రమానికి సహకరించిన శ్రీకంచి గోపికీష్ణ, శ్రీకంచి సురేంద్రనాథ్(సూరి)లకు నిరాశ్రయుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకరాపురం అశోక్‌కుమార్, వల్లీ బాషా, (బొమ్మ) డి.సుబ్బరాయుడు, మాధవరెడ్డి, శివశంకర్, ఆధరణ నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహకులు విజయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 11ప్రభాతవార్త:

దళితులకు హక్కుల పోరాట సమితి బి.కోడూరు మండలం డిహెచ్‌సి కమిటీ శనివారం వేయడమైనది. ఈ కమిటీ ఉద్దేశించి డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు పెంచలయ్య కమిటీ చేశారు. ఈ కమిటీలో సిపిఐ మండల కార్యదర్శి ఎర్రబల్లి ప్రసాద్, అనుచరులు డిహెచ్‌పిఎస్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, యేసన్న, రవి. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవకులకు స్ఫూర్తి పురస్కారాలు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 11ప్రభాతవార్త:

మనిషి బ్రతికి ఉన్నంతవరకు అందరూ అదరిస్తారు. అభిమానిస్తారు. ప్రాణం ఎప్పుడయితే పోతుందో మరుక్షణమే శ్మశానికి తరలిస్తారు. కొందరు అభాగ్యులు, అనాథలు ప్రాణం పోయాక దహన సంస్కారాలకు నోచుకోక హాస్పిటల్‌లో రోడ్ల పక్కన పడిఉంటారు. అలాంటి వారిని వివేకానంద ఫౌండేషన్ సభ్యులు మాత్రం తమ దృష్టికి వచ్చిన పార్థివ దేహానికి శాస్త్రయుక్తంగా, సంప్రదాయ పద్దతిలో అంత్య క్రియలు నిర్వహిస్తారు. అందుకు అంత్యక్రియలు నిర్వహిస్తారు. అందుకు అయ్యే ఖర్చును సంస్థ సభ్యులు, దాతలు భరించి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇలాంటి స్వచ్ఛంద సేవకులకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ఫూర్తి పురస్కా రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశ్శాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మా కళాశాలను ఎంచుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్ట మన్నారు. గణిత ఉపాధ్యాయుడు లింగంపల్లె చంద్రశేఖర్ మాట్లాడుతూ నా శిష్యుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి నిర్వహిస్తున్న వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు సంతోషం కలిగిస్తోందన్నారు. సంస్థ గౌరవ సలహాదారుడు రాజోలి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నేను అన్న నభావన ఎప్పుడైతే పోతుందో అప్పుడు సేవాభావం అలవరుతుందన్నారు. వివేకానంద ఫౌండేషన్ అధ్యక్షులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగిలా, యోధుడిలాగా మారాలని ఆకాంక్షించారు. తాను చదువుతున్న ఈ కళాశాలలో కొందరైనా సమాజసేవ వైపు అడుగులు వేయించాలని భావించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు గురుమూర్తి, చెముదూరి వీరాస్వామి, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామతులసి, శ్రీనివాస రెడ్డి, శ్రావణి, ప్రసన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు వస్తారు.. రాష్ట్రాన్ని గాడిన పెడతారు..

### టీడీపీ నాయకులు వి.ఎస్.అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, దుర్గాప్రసాద్, మన్‌మోహన్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, డిసెంబరు11 ప్రభాతవార్త

తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి తిరిగి వచ్చి రాష్ట్రాన్ని గాడిన పెడతారని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మారెడ్డి, నాయకులు దుర్గాప్రసాద్, సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం నగరంలోని 13వ డివిజన్‌లో ఆర్‌ఎంపీ డా.సుబ్బరాయుడు, బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు సేవలు అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ఇన్‌ఛార్జి బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు మరియు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జయరాంరెడ్డి, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవెలకుంట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, రామరాజుపల్లె మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మేకల వెంకటేష్ యాదవ్, వీరభద్రయ్య, మురళీమోహన్, ఇమ్రాన్, ఇలియాస్, గౌస్‌పీర్, చిన్నసుబ్బ రాయుడు, వెంకటరమణ, రాజన్న యాదవ్, మురళీ యాదవ్, ఈశ్వరయ్య, ఎల్లయ్య యాదవ్, అశోక్‌కుమార్, రవిశంకర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, మురళీ మోహన్, వెంకట సుబ్బయ్య, నాసర్ అలీ, రామానాయుడు, రామసుబ్బయ్య నాయుడు, డేరంగుల శివ, గంధం లక్ష్మణుడు, బీదోళ్ల స్వర్ణలత, తాటగిరి నిర్మల, చిప్పగిరి మీనాక్షి, మల్లేశ్వరి, అరుణదేవి, మీనాక్షి, మల్లేశ్వరి, అరుణాదేవి, అమరావతి, తెదేపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్, యూనియన్, డివిజన్ ఇన్‌ఛార్జిలు, వార్డు అధ్యక్షులు, నగర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా నూతన కమిటీ నియామకం



ప్రొద్దుటూరు డిసెంబర్ 11 ప్రభాతవార్త

కడప జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఇన్చార్జి లోకేష్ ఆధ్వ ర్యంలో ప్రొద్దుటూరు విభాగ భార తీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షులుగా వరప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కపిల్ రెడ్డి చరణ్ కుమార్‌లను నియమించారు పట్టణ ఉపాధ్యక్షులుగా జయలక్ష్మి హరీష్ కార్యదర్శులుగా వంశీకృష్ణ చంద్ర గణపతి కోశాధికారిగా సతీష్ ఉపాధ్యక్షులుగా అఖిల్ రెడ్డి నరేందర్ రెడ్డి తిరుమలరెడ్డి నియమించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఇన్చార్జి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి పట్టణ బీజేపీ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు అసెంబ్లీకో కన్వీనర్ పర్లపాడు గౌరీశంకర్ జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు జబీబుల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమణయ్య ప్రధాన కార్యదర్శి చలపతిరావు జిల్లా కార్యవర్గ సభ్యులు రామసుబ్బయ్య పట్టణ ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు11 ప్రభాతవార్త

అవినీతి అక్రమాకు పాల్పడుతున్న పోరుమామిళ్లలోని ప్రభుత్వ బీసీ వార్డెన్‌ని తక్షణమే సస్పెండ్ చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. పోరుమామిళ్లలోని ప్రభుత్వ బీసీ బాలుర ప్రీమెట్రిక్ హాస్టల్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు వార్డెన్‌గా ఉన్న మోహన్ హాస్టళ్లలో విద్యార్థులు లేకపోయినా హాజరు నమోదు చేసుకుంటూ బిల్లులు చేసుకుంటున్నారని తెలిపారు. ఆదివారం పోస్టుమెట్రిక్ హాస్టల్‌లో 10 మంది మాత్రమే ఉన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో 1 విద్యార్థి మాత్రమే ఉండగా బయోమెట్రిక్ మాత్రం పోస్టుమెట్రిక్‌లో 33 మంది ఉన్నా రని, ప్రీమెట్రిక్ నందు 46 మంది ఉన్నట్లు నమోదు చేసుకుంటూ మెస్ బిల్లులు మంజూరు చేసుకుంటున్నారని గతంలో కూడా అనేకమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయని తక్కువ మంది విద్యార్థులు ఉన్నా ఎక్కువ మంది విద్యార్థు లున్నట్లు బయోమెట్రిక్ నమోదు చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇవన్నీ తెలిసినా ఏపీసీడబ్ల్యూవో క్రిష్ణయ్యకు పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినా వార్డెన్‌పై చర్యలు తీసుకోలేదని జిల్లా కలెక్టరు స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీసీ హాస్టల్స్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు, నగర నాయకులు ఆజాద్, సొహెల్ పాల్గొన్నారు.

## నూతన బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

మైదుకూరు డిసెంబర్ 11,ప్రభాతవార్త

మైదుకూరు మండలంలోని ఎల్లంపల్లి గ్రామ సమీపంలోని శ్రీ తిరుమలనాథ స్వామి(వేంకటేవ్వరాస్వామి)ఆలయం వరకు కోటీ యాభై లక్షల రూపాయలతో వేసిన బిటి తారు రోడ్డును సోమవారం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి ప్రారంభించారు. అనంతరం తిరుమలనాథ స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకొన్నారు.తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఆలయం వరకు రోడ్డు వేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎందరో నాయకులు వస్తుంటారని ఎవరిన అడిగిన సరేనని వెళ్లాపోతున్నారని మీరు మామీద దయతో దేవుని మీద భక్తితో రోడ్డు వేయడం సంతోషంగా ఉందని ఆలయ పూజారి ఎమ్మెల్యేతో ఆనందం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి,వైస్ ఎంపీపీ ఊట కూరు రఘురామిరెడ్డి,జడ్పీటీసీ ఏ.వి.సుబ్బారెడ్డి,ఆదిరెడ్డిపల్లె సర్పంచ్ నాగేంద్ర ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి



మైదుకూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త

మైదుకూరులో సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమా వేశం లో రైతు సంఘం జిల్లా అధ్య క్షులు ఏ.వి సుబ్బారెడ్డి కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా లో కరువు తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు తీసుకున్న పంట రుణాలు అన్నింటిని రద్దుచేసి తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు.అలాగే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య సీపీఐ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు.భవన నిర్మాణ కార్మీక సంఘం నాయకులు వీరయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు జి రామ్మూర్తి, గంగయ్య, గోశెట్టి శ్రీరాములు, జి శ్రీనివాసులు, బంగారు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు

## నేడు డయల్ యువర్ డీఎం

జమ్మలమడుగు, డిసెంబరు11 ప్రభాతవార్త:

స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ సూచనలు, సలహాలను 9959225778 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

## వైభవోపేతం మునెయ్య స్వామి తిరుణాల మహోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 11, ప్రభాతవార్త



స్థానిక రామేశ్వరంలోని అవధూత మునెయ్యస్వామి ఆలయంలో సోమవారం తిరుణాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని కొబ్బరి కాయలు కొట్టి స్వామివారిని వేడుకున్నారు. కొందరు కోళ్లు, మేకలను బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వంటలు పండుకొని బంధుమిత్రులతో కలిసి భోజ నలు చేశారు. పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయించి తలనీలాలు సమర్పించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు బాలికేడ్లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిట లాడింది. ఆయన సమీపంలో ఏర్పాటు చేసిన వివిధ తినుబండారాలు, ఆట వస్తువుల దుకాణాలు, రంగుల రాట్నాలు చిన్నారులు ఆనందోత్సహంతో గడిపారు.

## శివోహం ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 11, ప్రభాతవార్త



శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం అగస్తేశ్వ రాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించా మని సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుశెట్టి ధనలక్షుమ్మ శ్రీరా ములు కుమారుడు బుశెట్టి రామ్మో హన రావు, కోడలు లక్ష్మిలత, శెట్టిపల్లె సిద్ధారెడ్డి, లక్ష్మిదేవి, కుమారుడు సిద్ధేశ్వర రెడ్డి, కుమార్తె సంధ్య, అల్లుడు సందీప్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 800మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్తీకమాస చివరి సోమవారం సంధర్భంగా భక్తుల మద్దతు ఎక్కువగా లభించడం సంతోషకరమైన విశయం అన్నారు. కార్యక్రమంలో శివో హం అన్న ప్రసాద సేవాసంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, విష్ణు నారాయణ పాల్గొన్నారు.

## ఆచూకీ లభ్యం

దువ్వూరు, డిసెంబరు11 ప్రభాతవార్త

మండల పరిధిలో రెండు గ్రామాల్లో ఇటీవల ఇంట్లో చెప్పకుండా వెళ్లిన వారి ఆచూకీ లభ్యమైనట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. గుడిపాడుకు చెందిన శివరామిరెడ్డి(18) సుమారు నెల రోజు క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. శివరామిరెడ్డి సోమవారం తిరుపతిలో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అతని తల్లిదండ్రులు వెళ్లి తీసుకొచ్చారు. అలాగే ఎక్కుపల్లెకు చెందిన ఖాదరమ్మ 2 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి బద్వేలులోని బంధువుల ఇంట్లో ఉండగా పోలీసులు పిలుచుకువచ్చారు. వీరిని స్థానిక తహసీల్దారు రమాకుమారి వద్ద హాజరుపరిచి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

## స్పందనకు వందనం

ముద్దనూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త



9వ తేదీన ప్రచురితమైన ఆఫీసు మార్చారు బోర్డు మరిచారు అనే వార్తా కథనానికి స్పందించి ఈఓ పీ ఆర్డీ వీరభద్రుడు సోమ వారం నాడు పాత సచివాలయం 2 వద్ద బోర్డును తొలగించి, సచివాలయంలో 1 వద్దకే సచివాలయం 2 మార్చామని ప్రజలు దీన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఘనంగా కుమ్మరి తిప్పశంకరయ్యకు పూజలు



మైదుకూరురూరల్ డిసెంబర్ 11, ప్రభాతవార్త

కడప జిల్లా మైదుకూరు మండలం వనిపెంట ఏరియా మైదుకూరు పోరుమామిళ్ల ప్రధాన రహదారి లో టీ. కొత్తపల్లి, బస్ స్టాప్ దగ్గర ఉన్న ప్రధాన తెలుగు గంగ కాలువ ఆనుకొని ఉన్న తిప్పిరెడ్డిపల్లి కుమ్మరి తిప్ప శివయ్యకు నాలుగవ సోమవారం కావడంతో ఘనంగా మహిళలు పెద్ద ఎత్తున ఈశ్వరుడికి పూజలు నిర్వహించారు. అంతేకాకుండా దగ్గరలో ఉన్న టీ కొత్తపల్లి, ముసల్ నాయని పల్లి, ఆదిరెడ్డిపల్లి, సుగాలి తాండా, ముదిరెడ్డిపల్లి, ఈ గ్రామాల ప్రజలు కుమ్మరి తిప్ప శివయ్యకు కార్తీక సోమారాలలో పెద్ద ఎత్తున రావడం ప్రతి సోమవారం ఈశ్వరుడికి పూజా కార్యక్రమాలు చేయడమే కాకుండా గుడి చుట్టూ శుభ్రంగా ఉండేలా చూడడం అక్కడ శివయ్యను ఏదైనా మనసులో తలుచు కొని గుడి చుట్టూ తిరగడం వల్ల అనుకున్నవి జరుగుతాయని నమ్మకం. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే శివయ్యకు గుడి కట్టాలని చాలామంది ప్రయత్నం చేసిన అక్కడ ఒకేరోజు నిర్మించాలని తెలుసుకొని ఇంతవరకు ఆ సాహసం ఎవరు చేయలేకపోయారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన తెలుగు కాలువ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ తిప్పిరెడ్డిపల్లె కొత్తపల్లి గ్రామ ప్రజలను పిలిచి ఇక్కడ గుడి నిర్మించాల అని చాలా ప్రయత్నం చేసినప్పటికీ ఎందుకో నిర్మించలేకపోయారు. అప్పటినుండి ఇప్పటివరకు అక్కడ చుట్టూ కొంతవరకు గోడ నిర్మించి గేటు నిర్మించారు. అయితే శివయ్య ఎప్పటికీ పైన ఎలాంటి నిర్మాణాలు చేయకుండా పందిరి ఏర్పాటు చేసి శివయ్య భక్తులు పూజలు నిర్వహిస్తుంటారు. ఈ మధ్యకాలంలో కొంతమంది శివయ్య భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు జెసిబి సహాయంతో భక్తులు నడవడానికి వాహనాలు పోవడానికి దారులు చేశారు. ఇప్పటికైనా ఐదు గ్రామాల ప్రజలు ఏదో చేయాలని అనుకున్న ఇప్పటికి ఏమి చేయలేకపోతున్నారు. శివయ్య భక్తులు ఎవరైనా ముందుకు వచ్చి కుమ్మరి తిప్ప శివయ్యకు అన్ని సౌకర్యాలు కల్పిస్తే బాగుండు అని భక్తులు కోరుకుంటున్నారు.

## ఖాజీపేటలో అయ్యప్ప గ్రామోత్సవం



ఖాజీపేట డిసెంబర్ 11, ప్రభాతవార్త

అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పురవీధులు అశ్వమేధ వాహనంపై ఊరేగిన హరిహర సుతుడు సాంప్రదాయ దుస్తులలో దీపం పట్టుకున్న మహిళలు, విచిత్ర వేషధారణ, మండలంలోని ఖాజీపేట గ్రామంలో సోమవారం నాడు శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు,సోమవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలతో పాటు మధ్యహ్నం రెండు గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మహిళలు సాంప్రదాయ దుస్తులలో దీపాలు వెలిగించి ద్వీప కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. విచిత్ర వేషధారణ, కన్నె స్వాములు కలశంతో పురవీధుల గుండా స్వామివారి గీతాలతో ఆకట్టుకోవడం జరిగింది. ఈ గ్రామంలోని పురవీధుల గుండా అశ్వమేద వాహనంపై ఊరేగింపుగా రాగా గ్రామస్తులు స్వామివారికి కాయ కర్పూరం అంద జేశారు. అనంతరం రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు,గ్రామస్తులు,అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అయ్యప్ప స్వాములకు,భక్తులకు(బిక్ష)అన్న ప్రసాదము ఏర్పాటు చేశారు.

## 19వ వార్డులోవై ఏపీ నీడ్స్ జగన్




ప్రొద్దుటూరు డిసెంబర్ 11,ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ 19వ వార్డు 21 సచివాలయ పరిధిలో వార్డు వైసీపీ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో చాంద్ బాష నిర్వహించిన వై.ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని వారు పేర్కొన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికై మహిళల ఖాతాలలో నేరుగా సంక్షేమ పథకాల ద్వారా నగదు జమ చేశామన్నారు. ద్వాక్రా మహిళల రుణాల మాఫీ విద్యా విధానంలో సమూలమైన మార్పులు ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు ఆరిగ్య భద్రత కల్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దేనని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయాలంటే తిరిగి సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ ముక్కంటి మల్లేశ్వర స్వామి తిరుణాల

మైదుకూరు డిసెంబర్ 11,ప్రభాతవార్త

కార్తీకమాసం అంటేనే శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడటం సహజం అందులో చివరి సోమవారం కావడంతో కడప జిల్లా,మైదుకూరు మండలం, చిన్నయ్యగారి పల్లె గ్రామ సమీపంలోని ముక్కొండ పున్య క్షేత్రాన్ని దాదాపు 20 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈశ్వరునికి తెల్లవారక ముందే అభిషేకంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు దాతల సహాయ సమకారంతో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.విజయనగర సామ్రాజ్య కాలం నుండి ప్రసిద్దిగాంచిన కోలాటాలతో,భక్తుల శివనామస్మరణతో ముక్కొండ క్షేత్రం మారుమ్రోగింది.ఓర్పుతో ఆలయ కమిటీ సభ్యాలు భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.

## ఉద్యోగాల కల్పన కోసమే జాబ్ మేళాలు

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు11 ప్రభాతవార్త

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పన కోసమే జాబ్ మేళాలు నిర్వహించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు సీడర్ ప్రతినిధులు పెంచలయ్య, రంగస్వామి, నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాయి సునీల్‌కుమార్ తెలిపారు. యువకులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు ఆశలు నెరవేర్చి ప్రతిభ చూపాలన్నారు. ఉద్యోగాల్లో స్థిరపడి తమ కుటుంబాలను బాగు చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 22 కంపెనీలు పాల్గొన్నాయి. అలాగే 76 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

## మోదీ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయం

– బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ధీమా



తంబళ్లపల్లె, డిసెంబరు11 ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోదీ పేద ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వైకాపా ప్రభుత్వం హైజాక్ చేసి తమ పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటని నేటి నుంచే కేంద్ర అభివృద్ధి పథకాలను ప్రతి గడపు వెలియడంలో తగ్గేదేలేదని అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్‌కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం తంబళ్లపల్లె బీజేపీ నాయకులు మగ్గాలు లక్ష్మయ్య ఇంటి ఆవరణలో జరిగిన బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఐదు కిలోల ఉచిత బియ్యం, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంతో పాటు రూ.5వేలు, చిన్నారులకు పోషక విలువలు గల బాలామృతం కిట్, ఉజ్వల పథకంలో రూ.7వేలు విలువ గల గ్యాస్ స్టవ్‌లు, పక్కా గృహాలకు రూ.1.80లక్షలు సాయం, ఉపాధి హామీ పనులలో వ్యవసాయసంబంధిత పనులు, రోడ్లు అభివృద్ధి పనులు, ఆయుష్మాన్ భవ పథకంలో ప్రతి నిరుపేదకు ఖరీదైన వైద్యం, 6లక్షల ఆరోగ్య బీమా కార్డులు, స్వచ్ఛభారత్ పథకంలో మరుగుదొడ్ల నిర్మాణం, నిరుద్యోగులకు పీఎంఈజీపై, ముద్ర పథకాలు ద్వారా రూ.10లక్షలు చొప్పున ఎలాంటి పూచీకత్తులు లేకుండా రుణ సౌకర్యం, ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కోసం జలజీవన్ మిషన్ కార్యక్రమం, రైతులకు రూ.6వేలు రైతు భరోసా, యూరియా, డీఏపీ ఎరువుల సబ్సిడీ, తదితర అభివృద్ధి పథకాలు అమలు చేస్తుండడం అభినందనీయమని భవిష్యత్తులో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చేయడానికి బూతుస్థాయి నుంచి కార్యకర్తలను ఉత్తేజరిచి ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట మగ్గాలు లక్ష్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ మంగరాజు, రామిగానిపల్లి శంకర్‌రెడ్డి, ఆకుల కృష్ణమర్తి, గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఎస్టీ నాయకుడు పిల్లస్వామి నాయక్, గాండ్ల సుబ్బయ్య, మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కార్తీక మహోత్సవానికి మల్లయ్యకొండంతా జనం



తంబళ్లపల్లె, డిసెంబరు11 ప్రభాతవార్త:

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగే చివరి కార్తీక మాసం కావడంతో సోమవారం భక్తులు వేలాదిగా తరలిరావడంతో మల్లయ్య కొండ భక్తులతో కిటకిటలాడింది. మహాశివరాత్రి పర్వదినాన్ని తలపించింది. ఉదయం శివపార్వతులకు ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాముల ఆధ్వర్యంలో మహిళా భక్తులు ఉపవాస దీక్షతో కార్తీక మాస సందర్భంత ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున కార్తీక దీపోత్సవం నిర్వహించారు. వేలాదిగా జనాలు సౌకర్యార్థం మదనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రమణారెడ్డి కొండకు ఐదు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. మల్లయ్యకొండ చరిత్రలో ఇంత పెద్దఎత్తున భక్తులు తరలిరావడం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కుటుంబం చేసిన అభివృద్ధే కారణమని భక్తులు వేవెళ్ల పొగడడం విశేషం.

## జనసేన పార్టీ నాయకుల అరెస్ట్ వైకాపా కిరాతక చర్యే

– మండల జనసైనికుడు ఎద్దుల నరసింహులు



తంబళ్లపల్లె, డిసెంబరు11 ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ నిర్బంధంతో పాటు అరెస్టు చేయడం వైకాపా నాయకుల కిరాతక చర్యకు నిదర్శనమన్నారు. జనసేన నాయకుడు ఎద్దుల నర్సింహులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఎంపీ నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌కు వాస్తు ప్రకారం రోడ్డు ఉండకూడదని టైకున్ జంక్షన్ రోడ్డు మూసివేయడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వైకాపా ప్రభుత్వం కొత్త రోడ్లు వేయడం చేతకాక ఉన్న రోడ్లను మూసివేసి చేతకాని దద్దమ్మలుగా మిగిలారన్నారు. వైకాపా అసమర్థ, అరాచక, హత్య రాజకీయాల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని త్వరలో వైకాపా వారు శంకరగిరి మాన్యాలు పట్టించి బంగాళాఖాతంలో కలిపేయడం కాయమన్నారు. భవిష్యత్తు జనసేన, తెదేపాదే అని అధికారాన్ని పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల పోరాటాలు ఆగవని ఇవే మీకు చరమాంకమని హెచ్చరించారు.

## కార్తీక మాస లక్ష దీపోత్సవానికి అశేష జనకెరటం



బి.కొత్తకోట, డిసెంబరు11 ప్రభాతవార్త:

బి.కొత్తకోట నగర పంచాయతీలో సోమవారం జరిగిన కార్తీకమాసం లక్ష దీపోత్సవ కార్యక్రమానికి వేలాదిగా జనకెరటమై భక్తులు హాజరై కనులవిందు చేసుకున్నారు. సోమవారం సాయంత్రం బి.కొత్తకోట నగర పంచాయతీకి చెందిన శ్రీమహావిష్ణు సేన వారి ఆధ్వర్యంలో జరిగిన కార్తీక మాసపు లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచలానంద ఆశ్రమం, బ్రహ్మం గారిమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరజానందస్వామి హాజరై కార్తీక మాసపు లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. స్వామీజీ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవాన్ని బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి పీటీఎం రోడ్ల నందు వేలాది మంది భక్తులు మహిళలు ఊరేగింపుగా వైశ్య వీధి, మెయిన్ బజార్‌తో పాటు పురవీధుల్లో అట్టహాసంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసపు లక్ష దీపోత్సవానికి మహిళా భక్తులు పెద్దఎత్తున పుష్పాలంకరణలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు, ప్రసాదాలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి.కొత్తకోట నగరంలో జరిగిన కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం చారిత్రాత్మకమని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి శ్రీమహావిష్ణు సేవా సంఘం సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వైభవోపేతంగా కీర్తక మాసం లక్ష దీపోత్సవ కార్యక్రమం దేదీప్యమానంగా వెలుగొందడంతో వేలాది మంది ప్రజలు దీపోత్సవానికి సాష్టాంగ ప్రమాణాలు చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమానికి బి.కొత్తకోట నగర పంచాయతీలోని ప్రజలు కులమతాలకతీతంగా పాల్గొని కనుల విందుగా వీక్షించి తన్మయత్వం పొందారు.

## సీనియర్ రెసిడెస్ట్ పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెస్ట్ ఖాళీ భర్తీకి అర్హులైన పోస్టు గ్రాడ్యుయేట్‌ల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మదనపల్లె ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు ఈనెల 15న జరిగే ఇంటర్వ్యూలో పాల్గొనాలని తెలిపారు.

## ఇంటిపట్టాల కోసం స్పందనాలో ఆర్డీఓకు వినతి

మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త :



సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటిపట్టాలు ఇవ్వాలంటూ స్పందనాలో ఆర్డీఓ ఎం ఎస్.మురళికి విన్నవించారు. వలసపల్లె గ్రామం గుంటివారి పల్లె సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణంలో పలువురు ఇండ్లు కోల్పోయారు. వీరికి ఇంటి నిర్మాణాలకు గానూ వలసపల్లె సమీపంలోని బైపాస్‌రోడ్డులో ఇంటిపట్టాలు ఇచ్చి ఇంటినిర్మాణ పనులు చేపట్టాలని ఆ గ్రామ సర్పంచ్ తనయుడు గువ్వల నాగరాజరెడ్డి ఆర్డీఓకు విన్నవించారు. డివిజన్‌లోని పలువురు వివిధ సమస్యలపై స్పందనాలో విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలు విన్నవిస్తే సత్వరం పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు. ఎక్కువుగా భూ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని వీటికి ఆయా మండల రెవెన్యూశాఖ అధికారులతో విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రోడ్లు నిర్మాణ పనులు చేపట్టండి

స్పందనాలో కమీషనర్‌కు విన్నపం



మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

మున్సిపాలిటి పరిధిలోని రెండవ వార్డులో కొత్తగా రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణ పనులు చేపట్టాలని ఆ వార్డు ప్రజలు సోమవారం మున్సిపల్ స్పందనాలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీలకు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతంగా ఉంటున్న వైఎస్ఆర్ కాలనీలో ప్రజలు పలు సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు, మురుగునీటి కాలువలు లేక నిత్యం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వీరితో పాటు సచివాలయంలో పనిచేసే ఎనర్జి ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కమీషనర్‌కు విన్నవించారు. అంతేకాకుండా పట్టణంలో వివిధ సమస్యలపై ప్రజలు స్పందనాలో విన్నవించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు.కార్యక్రమంలో టిపిఎస్ జగదీశ్వర్‌రెడ్డి, ఆర్ఓ నాగేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాదేళ్ళ మనోహర్ అరెస్టు హేయమైన చర్య

జనసేన పార్టీ నాయకులు ఆరోపణ



మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

విశాఖపట్టణంలో సోమవారం శాంతియుతంగా నిరసనలు చేపట్టేందుకు విచ్చేసిన జనసేన పార్టీ పిఏసి ఛైర్మెన్ నాదేళ్ళ మనోహర్‌ను పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంగారపు స్వాతి ఆరోపించారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైజాగ్‌లోని టైకూన్ కూడలిని ఆ ప్రాంత ఎంపి సత్యనారాయణ ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం నెలరోజులుగా మూయించారన్నారు. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కూడలిని తెరిపించే క్రమంలో మనోహర్ నిరసన వ్యక్తం చేసేందుకు వెలుతుండగా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. మనోహర్‌ను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళనకార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాలశివరామ్, నాయని జగదీష్, గ్రానైట్‌బాబు, రెడ్డమ్మ, నవాజ్, లవన్న, పవన్, శంకర్, జనార్థన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిశెట్టిపల్లెలో వికసిత్ భారత్ యాత్ర




మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లె, కొత్తపల్లెలో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహించారు. ఈఓఆర్డి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈఓఆర్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉండి లబ్ది పొందకుండా మిగిలిపోకూడదన్న లక్ష్యంతోనే ప్రధాని నరేంద్రమోడి వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద గ్యాస్‌స్టావ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరత్‌రెడ్డి, లక్ష్మీదేవి, సెక్రటరీలు సంధ్య, పక్రుద్దిన్‌లు పాల్గొన్నారు.

## నాదేళ్ళ మనోహర్‌ను అరెస్టు చేయడం సిగ్గుచేటు

మైఫోర్స్ మహేష్



మదనపల్లెక్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

విశాఖపట్టణంలో సోమవారం శాంతియుతంగా నిరసనలు చేపట్టేందుకు విచ్చేసిన జనసేన పార్టీ పిఏసి ఛైర్మెన్ నాదేళ్ళ మనోహర్‌ను పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని జనసేన పార్టీ మైఫోర్స్ మహేష్ సోమవారం తెలిపారు. వైజాగ్‌లోని టైకూన్ కూడలిని ఆ ప్రాంత ఎంపి సత్యనారాయణ ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం నెలరోజులుగా మూయించారన్నారు. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కూడలిని తెరిపించే క్రమంలో మనోహర్ నిరసన వ్యక్తం చేసేందుకు వెలుతుండగా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. మనోహర్‌ను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళనకార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో కనీసం ప్రజలు పడుతున్న బాధలను చూపి విపక్షాలు వాటిపై నిరసన తెలిపే హక్కు లేకపోవడం శోయనీయంగా ఉందన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా మారి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవలంభించాలని కోరారు. జనసేన పార్టీ పీఎస్‌పి ఛైర్మెన్‌నువిడుదల చేసి ఆయను ప్రభుత్వం బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సందీప్‌రెడ్డి, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఆరోగ్యపరీక్షలు తప్పనిసరి

డాక్టర్ రమేష్‌రెడ్డి



పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:

మండలంలోని తలపుల పీహెచ్‌సీలో గర్భిణీ స్త్రీలు ప్రతి నెల 9వ తేదీన ఆరోగ్య పరీక్షలు విధిగా చేయించుకుని మాతత్వంకు చేయూత ఇవ్వండని డాక్టర్ రమేష్‌రెడ్డి గర్భిణీ స్త్రీలకు తెలిపారు. సోమవారం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు వ్యాధుల నిర్ధారణకు, రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్, మధుమేహం, అధిక రక్తపోటు, తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపినీ చేసి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దూర ప్రాంత గ్రామీణ గర్భిణీ స్త్రీలకు తలపుల నివాసి నీళ్ల రామమోహన్ 28 మంది గర్భవతులకు రొట్టె, పాలు పంపిణీచేసి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, కుసుమ, నాగవేణి, పాముస్నీసా, కుముదా, కుమార్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలు మదనపల్లెలో జరగడం గర్వకారణం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లెక్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయి క్రీడలు మదనపల్లెలో జరగడం సంతోషకరమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బిటి కళాశాల మైదానంలో 67వ ఏపి స్కూల్‌గేమ్స్ పెడరేషన్ అండర్–14 హాకీ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ క్రీడలు రాష్ట్ర, దేశాల సరిహద్దుల చెరిపేసి స్నేహాన్ని పెంచుతాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాల నుంచి బాల, బాలికల మధ్య హాకీ టోర్నమెంటు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ హాకీ క్రీడకు పెట్టింది పేరు మదనపల్లె అని ద్యాన్‌చంద్ వంటి ప్రఖ్యాత క్రీడాకారులు మదనపల్లెలో హాకీ ఆడారని తెలిపారు. అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వసంత, మున్సిపల్ కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ హరిహరప్రసాద్, ఏసిటిఓ నాగేంద్రబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసనలు




మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్, కార్పోరేషన్, నగర పంచాయితీల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, రెగ్యులర్ పారిశుద్య, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లు, డ్రైవర్లు పార్క్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికై ఈనెల 27నుంచి కార్మికులు సమ్మెబాట పట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, తిరుమలప్ప, వృద్విరాజ్, వాసు, మధు, భాగ్యలక్ష్మి, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో కత్తితో దాడిచేసి వ్యక్తిపై హత్యాయత్నం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :



పట్టణంలో ఓ వ్యక్తిపై ప్రత్యర్థి కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం కలకలం రేపింది. పట్టణంలోని కదిరిరోడ్డు, రెడ్డిస్‌కాలనీలో కాపురం ఉన్న వెంకటరమణారెడ్డి, కుమారుడు మల్లికార్జునరెడ్డి(45)తో అదే ప్రాంతంలో ఉంటున్న వంశీధర్‌రెడ్డి డబ్బులు విషయమై గొడవ పడ్డాడు. ఈ క్రమంలో స్థానిక బ్రహ్మంగారి గుడికి సమీపంలోని కురవంకకు వెళ్ళే రోడ్డులో ఒంటరిగా ఉన్న మల్లికార్జునరెడ్డిపై ప్రత్యర్థి వంశీధర్‌రెడ్డి కత్తితో దాడిచేసి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితున్ని స్థానికులు వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఖాదర్‌బాషా

రామసముద్రం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కోడిపల్లె ఖాదర్‌బాషాను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు అల్లాభక్షు సోమవారం ప్రకటించారు. సీనియర్ నాయకులు రామక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖాదర్‌బాషా మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షులు రుద్రరాజు, గౌతమ్, ఏపి వర్కింగ్ అధ్యక్షులు తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షులు అల్లాభక్షు, లీలా శ్రీనివాస్, రెడ్డిసాహెబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువతకు కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో అజ్గర్, ముబారక్, కదిరిప్ప, క్రిష్ణప్ప, సర్దార్, బాబాజాన్, బాబు, చాంద్‌బాషా, మౌలా, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు బాట కార్యక్రమం

పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ఎదుట సోమవారం వార్డుబాట కార్యక్రమంలో భాగంగా పెద్దకాలువ క్లీన్ అండ్ గ్రీన్ చేయడం పరిశీలిస్తున్న సర్పంచి జీనత్‌షఫీ, ఎర్రమరెడ్డి గుట్టలో నీటి సరఫరా పైపులైన్ వేయడానికి సర్పంచి షేక్ జీనత్‌షఫీ, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, ఈవో ప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవి, పంచాయతీ పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రరాష్ట్ర క్రీడా పోటీలు

ఎంపిడిఓ నారాయణస్వామి



రామసముద్రం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

ఆడుదాం ఆంధ్రరాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు విజయవంతం చేయండి ఎంపిడిఓ తెలిపారు. యువతి యువకులు పాల్గొని క్రీడాప్రతిభను చాటాలని తెలిపారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రరాష్ట్ర క్రీడాస్థాయి పోటీల్లో యువతీ, యువకులు పాల్గొని సత్తా చాటాలని తెలిపారు. ఈ క్రీడల్లో కోకో, కబడి వంటి పోటీల్లో పాల్గొనాలన్నారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం

పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:



వైకాపా నాయకులు విశాఖ ఎంపీ టవీయస్ మూర్తి అక్రమ లేఅవుట్ వేసి ప్రజలు తిరిగే దారి మూసేసి అపార్టుమెంట్లు నిర్మిస్తుంటే ప్రశ్నించిన జనసేన పొలిటికల్ ఆఫేర్ కమిటీ ఛైర్మన్(పీఏసీ) నాదెండ్ల మనోహర్‌ను పోలీసులు అరెస్టుచేయడం అప్రజాస్వామికం అని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి జనసేన కార్యకర్తలతో పట్టణంలోని సైనిక్ నగర్‌లో తన సొంత గహం నందు నిరసన వ్యక్తం చేశారు. మా నాయకుడిని అరెస్టు చేయడం సమంజసం కాదని ఇలాంటి అరెస్టులకు జనసేన కార్యకర్తలు భయపడేది లేదని వెంటనే మా నాయకులు నాదెండ్ల మనోహర్‌ను విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పీలేరు, కేవి.పల్లె, మండలాధ్యక్షులు మోహనకష్ణ, మహేష్, ఉపాధ్యక్షులు గురుమోహన్, ధనశేఖర్, గజేంద్ర, పవన్, నవీన్, హరీష్, షఫీ గాయత్రి, పూల, ప్రభాకర్, యువత అధ్యక్షులు గౌస్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడాకారుడు షేక్ జాకీర్‌హుస్సేన్ మృతి

పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:

పీలేరుకు చెందిన సీనియర్ స్టాంప్‌వెండర్,రాష్ట్రస్థాయి క్రీడాకారుడు షేక్ జాకీర్‌హుస్సేన్(60) ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాదపడుతూ మతిచెందాడు, వీరి మతికి స్థానిక స్టాంపు వెండర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, షేక్ మస్తాన్ సాహెబ్, పీవి.రమణ, వి.చలపతి, భాస్కర్‌రెడ్డి, పి..రామచంద్రయ్య, లోకనాథం, సత్తార్, రజాక్, సురేంద్రరెడ్డి, జాఫర్, రహమత్‌బేగ్, సదాశివరెడ్డి, రామమూర్తి, స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పలువురు దస్తావేజు లేఖరులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం

ప్రయాణీకులకు లక్కీడిప్ ద్వారా బహుమతులు

పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:



స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో డిపో మేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో నవంబరు నెలలో సోమల– కలకడ మార్గంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు డాక్టర్ దేవులపల్లె మౌర్య కంటి ఆసుపత్రి వైద్యుల వారి సౌజన్యంతో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను సోమవారం అందజేశారు.

పీలేరు– టి.సుండుపల్లె మార్గంలో లక్కీడిప్ తీయగా ప్రథమ బహుమతి అమితాబ్(పీలేరు), ద్వితీయ బహుమతి మస్తాన్‌వలి, తతీయ బహుమతి షంషాదాబిలు, అలాగే సోమల– కలకడ మార్గంలో లక్కీడిప్ తీయగా జమద్‌ఖాన్ (కలికిరి), బాలకష్ణ(కలకడ), మనోహర (సోమల),లకు బహుమతులు అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు (ట్రాఫిక్) సుబ్బమ్మ, బీఎస్ఎమ్ రెడ్డెప్ప, బాబునాయక్, అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో పాల్గొన్న ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి

పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:



పల్లెల్లో ప్రశాంత వాతావరనంలో ఓ పండుగలా ప్రతిఏటా గ్రామస్తులు అందరూ కలిసి మెలసి జరుపుకునే జాతరలాగా జరిగే అమ్మవారి జాతరలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు నిలయాలైన పల్లెల్లో అన్నదమ్ముల వలె ఆత్మీయులతో బంధువులతో జరుపుకునే జాతరకు ఆహ్వానించడం సంతోషదాయకమని ఆయన అన్నారు. సోమవారం వాల్మీకిపురం మండలం మేకలవారిపల్లెలో గ్రామస్తులు కలిసి గంగమ్మ జాతరలో పాల్గొనడమే కాకుండా గ్రామస్తులతో కలిసి వన భోజనాల కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించేందుకు తామెప్పుదు ముందుంటానని ఆయన భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో నరసింహులు, చంద్రశేఖర్, చిన్నప్ప, శ్రీరాములు, రమేష్,గంగులప్ప, లక్ష్మీ నారాయణరెడ్డి, ఒరుగంటి రమేష్ వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవ మానవత్వానికి నిలువుటద్దం

– ఎంపీడీవో సురేంద్రనాథ్

తంబళ్లపల్లె, డిసెంబరు11 ప్రభాతవార్త:



అభం శుభం తెలియని దివ్యాంగులకు నిస్వార్థంగా మనం చేసే సేవ మానవత్వానికి నిలువుటద్దంగా నిలుస్తుందని ఎంపీడీవో సురేంద్రనాథ్ ప్రబోదించారు. సోమవారం స్థానిక భవిత కేంద్రంలో ఎంఈవో త్యాగరాజు సారథ్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, దివ్యాంగుల సేవ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారం వర్ణణాతీతమన్నారు. ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లే అని కొనియాడారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలకు ఏర్పాటు చేసిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అదే విధంఠ ఐదు మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవితా కేంద్రం అధ్యాపకులు, ఫిజియోథెరపీ సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా రామలింగేశ్వరాలయంలో లక్ష దీపోత్సవం

రామసముద్రం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :



కార్తీకమాసం నాల్గవ వారం సోమవారం పూజలు మండలంలోని పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. పలు శివాలయాల్లో తెల్లవారుజామునుంచే అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా లక్ష దీపోత్సవం నిర్వహించారు. చెంబకూరులోని లోకనాదేశ్వర, మూగవాడి పుండరీశ్వరస్వామి, రామలింగేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు పోటేత్తారు. మహాశివునికి అభిషేకాలు నిర్వహించారు. శివున్ని దర్శించుకొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన పొలతల



పెండ్లిమర్రి, డిసెంబరు11 ప్రభాతవార్త:

మండలంలోని గంగనపల్లె పంచాయతీలో వెలసిన శ్రీ పొలతల మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో చివరి 4వ సోమవారం కావడంతో కిటకిటలాడింది. బండెన్నన్న, పుట్టాంజయనేయస్వామి, అక్కదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీనాయన ఆశ్రయంలో భక్తులందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి, ఈవో శ్రీనివాసులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం సలహాదారుడు ధనుంజయరెడ్డి

ఓబులవారిపల్లె, డిసెంబరు11 ప్రభాతవార్త:



ఏపీ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని సీఎం సలహాదారుడు ఆర్.ధనుంజయరెడ్డి సోమవారం ఆయన నివాసంలో ఆహ్వానించి డీజీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఓబులవారిపల్లె మండలంలో ఉన్న తల్లెంవారిపల్లె గ్రామ దేవత సత్యమ్మకు పూజలు నిర్వహించి సందర్శించుకున్నారు. అదే విధంగా ధనుంజయరెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు, డీఎస్పీ చైతన్య, ఓబులవారిపల్లె పోలీసులు, వైసీపీ నాయకులు, సాయికిశోర్‌రెడ్డి, ముద్దా బాబుల్‌రెడ్డి, చెవి శ్రీనివాసులురెడ్డి, సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, గురివిరెడ్డి, ఏపీఎండీసీ మోడల్ ఆసుపత్రి మేనేజర్ చిన్‌రెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా మారుమ్రోగిన శివాలయాలు



పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్త:

స్థానిక బ్రాహ్మణవీధిలోని శివాలయంలో కార్తీకసోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. నోములునోచుకునే భక్తులు వేకువజాము నుంచే శివాలయంకు చేరుకుని శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు కుమారస్వామి కేదరేశ్వరిదేవి వ్రతం కథను భక్తులకు వివరించి కథ సారాంశం తెలిపి అనంతరం నోములు నోచుకునే భక్తులచే నోములు నోయించారు. అనంతరం భక్తులు దేవుని దర్శించుకున్నారు .ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## వినయ్ కుమార్‌కు ఏపీజే అబ్దుల్ కలాం ఐకాన్ అవార్డు

రాయచోటి,డిసెంబర్11, ప్రభాత వార్త :



హైదరాబాదు పట్టణంలోని శెట్టి బలిజ భవనం నందు శ్రీ లంబోదర కల్చరర్ అకాడమీ రాజన్న సిరిసిల్ల వారు ఘనంగా నిర్వహించిన 8వ జాతీయ స్థాయి బాల కళోత్సవాలు 2023 సంవత్సరంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా డాక్టర్ అబ్దుల్ కలాం ఐకాన్ పురస్కారాన్ని వనపర్తి జిల్లా ఎడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్టు డైరెక్టర్ వి.వినయ్ కుమార్ ఆయన విద్యార్థి దశ నుండి ఎన్నోవిస్తృత స్థాయి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దాదాపుగా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల్లో నైపుణ్యాన్ని, విజ్ఞానా న్ని వెతికి తీసే దానికి కలాం విజన్ పేరుతో సైంటిఫికల్ ప్రాజెక్టు ఎక్స్ పో ను ఎంతో మంది విద్యార్థుల కోసం ఉచితంగా నిర్వహించారు. అంతే గాకుండా రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు, యువతకు అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి విస్తృత స్థాయి సేవా కార్యక్రమాలు చేశారు. విధ్యార్థుల్లో ఉండే నైపుణ్యాలను వెతికి తీసేందుకు కృషి చేసినం దుకు గాను ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు.

## 5వ రోజుకు చేరుకున్న పాదయాత్ర



బద్వేలు ,డిసెంబర్11 ప్రభాతవార్త :

టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి చేపట్టిన పల్లెపల్లెకు పాదయాత్ర సోమవారం 5వ రోజుకు చేరుకుంది. ఈపాదయాత్రకు ప్రజలు జనం ప్రభంజనంలా తరలివచ్చారు. సోమవారం నాటి పాదయాత్ర సావిశెట్టి పల్లె, ఇటుకలపాడు, అమగంపల్లి, వంకమర్రి, సిద్దాయిపల్లి, వడ్డమాను గ్రామాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ను గెలిపించి సమాజంలోని అన్ని వర్గాలవారు మోసపోయారని, ఇది గ్రహించిన ప్రజలు లబోదిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాశినాయన మండలంలో భూకబ్జాలు అధికమయ్యాయని టీడీపీ అధికారంలోకి రాగానే ఈ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచుతామని , ఇక్కడి సమస్యలను తన బాధ్యతగా తీసుకుని సమస్యల పరిష్కారానికి టీడీపీ ప్రభుత్వంలో కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులు కేవలం మాటలకే పరిమితమయ్యారు తప్ప హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఇక్కడ స్థానికేతరుతు సైతం భూకబ్జాలకు పాల్పడుతున్నారంటే వారికి వైసీపీ నాయకుల సహకారం ఏమాత్రం ఉందో అర్థమవుతుందన్నారు. తాను ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలు ఉండనే ఉన్నాయని, ఈ ప్రభుత్వం హయాంలో సమస్యలు తప్ప పరిష్కారాలు లేవన్నారు. పాదయాత్రలో భాగంగా ఇటుకలపాడు గ్రామంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. వీరిలో వల్లంపీరయ్య, మండ్ల తిరుపాలు, బాలాజి, మాండ్ల పెద్ద రమణయ్య, బూసి సుబ్బయ్య, గుర్రయ్య యాదవ్, నల్లబోతుల వీరయ్య, తదితరులు ఉన్నారు. వీరిని రితేష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ టీడీపీ బాద్యులు రోశన్న, పార్టీ అధ్యక్షులు రాజారెడ్డి, గురివిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి , వేణుగోపాల్ రెడ్డి, రోహిత్ రెడ్డి, నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

డిఆర్ఓ సత్యనారాయణ



రాయచోటి,డిసెంబర్11, ప్రభాత వార్త :

సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమంలో డిఆర్వో సత్యనారాయణ, సర్వే శాఖ ఏడీ జయరాజ్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ధరఖాస్తులు, బియాండ్ ఎస్ఎస్ఏ, రీఓపెనింగ్, లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కార్తీక మాస వేడుకలు

ఊటుకూరులో నాగలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

నాలుగో సోమవారం కిక్కిరిసిన శివాలయాలు

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త



కార్తీకమాసోత్సవం సోమవారం భక్తుల శివనామస్మరణతో ఘనంగా ముగిసింది. చివరి కార్తీక సోమవారం కావడంతో శైవ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. చెయ్యేరునదిలో వేలాది మంది భక్తులు కార్తీక పుణ్యస్నానాలు ఆచరించారు. నది ఒడ్డునే ఉన్న అగస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. రాజంపేట శివాలయంలో ప్రత్యేక అలంకరణ చేశారు. శివునికి అపర భక్తుడైన భక్తకన్నప్ప జన్మస్థలి ఊటుకూరులో కీర్తక సోమవారాన్ని పురస్కరించుకుని నాగలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ పురోహితులు ఫణిస్వామి, శ్రీకాంత్‌స్వాములు నాగలింగేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. అర్ధనారీశ్వరుడిగా అలంకరించారు. ఊటుకూరు శివాలయంలో నాగబంధం ఉందని ఇందుకు గుర్తుగా ఆలయ మధ్యరంగంలో రాతి కట్టంలో నాగుపాము ప్రతిష్ఠించడమే ఇందుకు కారణమని పురోహితులు పేర్కొన్నారు. అలాగే అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. అత్తిరాల మడుగులో వేలాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మన్నూరు శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మందపల్లె పాలేశ్వరస్వామి ఆలయంలో ఆకేపాడు పరిసర గ్రామాల

## నేటి వైసిపి సామాజిక సాధికారయాత్రలో సత్తా చాటాలి

మేడా, ఆకేపాటిలు

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలో మంగళవారం జరిగే వైసిపి సామాజిక సాధికారిత బస్సుయాత్రలో పార్టీశ్రేణులు పెద్దఎత్తున పాల్గొని పార్టీ సత్తాను చాటాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బోయనపల్లెలోని మేడా భవన్‌లో పార్టీ సమన్వయకర్త, ఎమ్మెల్సి పి.రామసుబ్బారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ హయాంలో సామాజిక సమీకరణలను పక్కాగా పాటించి అన్నివర్గాల ప్రజలకు, నాయకులకు పదవుల్లో కూడా పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక సాధికార యాత్ర రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు. జిల్లాలో బస్సు యాత్రలకు విశేష స్పందన వస్తుందని వెల్లడించారు. బస్సుయాత్రకు స్పందన లేదని చెప్పడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## భానుమూర్తిశర్మ నిర్వహిస్తున్న పాదయాత్రలో విశిష్టత

టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త

గత 3 దశాబ్దాలుగా పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచర్యులు కలియుగదైవం వేంకటేశ్వరస్వామి సన్నిధికి నడిచిన దారిలో భానుమూర్తిశర్మ నిర్వహిస్తున్న పాదయాత్ర ఎంతో విశిష్టత ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. సోమవారం కుక్కలదొడ్డి వద్ద తిరుమల పాదయాత్రకు దేవరకొండ భానుమూర్తిశర్మ వెళుతున్న వేలాదిమంది భక్తులకు జగన్‌మోహన్‌రాజు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడమేగాకుండా స్వయంగా వడ్డించారు. పాదయాత్రగా వెళుతున్న భక్తులకు అల్పాహారం అందించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా తిరుమల పాదయాత్రకు వేలాదిమంది భక్తులను తీసుకెళ్లి శ్రీవారి దర్శనభాగ్యం కల్పిస్తున్న భానుమూర్తిశర్మకు ఎంతో పుణ్యమని పేర్కొన్నారు. కలియుగదైవం వేంకటేశ్వరస్వామి దర్శనమంటేనే ఎంతో మహాభాగ్యమని భక్తులు భావిస్తారని, అలాంటిది ప్రతి సంవత్సరం కాలినడకన తీసుకెళ్లడం మహత్కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు తిరుమలకు కాలినడకన బయలుదేరారు.

## పెండ్లిమర్రిలో వీరభద్రస్వామికి ఘనంగా పూజలు

పెండ్లిమర్రి, డిసెంబరు11 ప్రభాతవార్త:



పెండ్లిమర్రిలో వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వమించారు. వీధి వీధినా స్వామి వారి ఊరేగింపు వైభవంగా చేపట్టారు. ప్రజలు కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## తంబెళ్లవారిపల్లెలో డిజిపికి ఘనస్వాగతం



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త

రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిని రైల్వేకోడూరు వైసిపికి చెందిన పంజం సుకుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు రక్కాసి ధనుంజయ్యరెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తంబెళ్లవారిపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్యమ్మతల్లి గుడికి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతోకాలంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సత్యమ్మతల్లి దేవాలయానికి సోమవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో రైల్వేకోడూరుకు చెందిన గురివిరెడ్డి, పంజం వేణుగోపాల్‌రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మతో పాటు కిషోర్‌రెడ్డి, కొలూరి అమరేశ్వర్‌రెడ్డి, రైల్వేకోడూరు సిఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐలు డాక్టర్ నాయక్, ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లవేళలా పేదలకు అండగా ఉంటాం

– పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రాయచోటి రూరల్, డిసెంబరు11 ప్రభాతవార్త:



ఎల్లవేళలా తాము పేదలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని మాసాపేట 2వ వార్డులో రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్డు, 34వ వార్డులో రూ.80లక్షలు గడప గడప మరియు మున్సిపల్ నిధులతో పూర్తయిన సిమెంటు రోడ్లు, డ్రైనేజీల శిలాఫలకాలను రూ.9లక్షల సోలార్ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ రూ.9లక్షల మెప్మా సీఆర్‌సీ భవన ప్రారంభాలను మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ ఛైర్మన్ దశరథరామిరెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి పద్మావతి, గూడూరు, అమ్మాజీ తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. భారీ జనసందోహం మధ్య పండుగ వాతావరణంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్లు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, జీఎండీ ఇమ్రాన్, ఈశ్వర్‌ప్రసాద్, కొలివి హారూన్, విక్కీ, దేవవేంద్ర, జావీద్, అవమీర్, కోఆప్షన్ సభ్యులు అయ్యవారురెడ్డి, హాజరత్, ఖాదర్‌వల్లీ, అన్నా సలీం, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, నూర్ బాషా, సంఘ జిల్లా అధ్యక్షుడు మౌలా, జేసీఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, ఆసీఫ్ అలీఖాన్, రౌనక్, మాజీ కోఆప్షన్‌జాఫర్ అలీ, జాన్, ఆర్ట్స్ శంకర్, కొత్తిమీర ప్రసాద్, చాను, గగ్గుటూరి ఇబ్రహీం, జుల్లా బాబయ్య, మాజ్, మస్తాన్, ఖాదర్‌వలీ, అబ్దుల్ రహీం, షామీర్, అమీర్, ఖాదర్ హుసేన్ పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక సోమవారం

పుల్లంపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ శాంతిలింగేశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం చివరి సోమవారాన్ని అత్యంత వైభవంగా భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు అన్నప్రసాదాలను పంచిపెట్టడం జరిగింది. తెల్లవారుజామునుంచే భక్తులు శివాలయం చేరుకుని దీపాలను వెలిగిస్తూ స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ముఖ్యంగా మహిళలు బారులుతీరి శివాలయం చేరుకున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆకాశ దీపాన్ని శివపార్వతి సంస్థల అధినేత సతీమణి సోమా శ్రీలత వెలిగించడం ఆనవాయితీ. అదే ఆనవాయితీగా జరుగుతోంది. సోమవారం కూడా ఆమె ఆకాశ కార్తీకదీపం వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లంపేట చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన శివభక్తులు చివరి సోమవారం విరివిగా పాల్గొన్నారు.

## శివాలయాలలో పోటెత్తిన శివభక్తులు



బద్వేలు అర్బన్, డిసెంబర్11 ప్రభాతవార్త :

కార్తీకమాస సోమవారం పురస్కరించుకుని బద్వేలు పట్టణంలోని రూపరాంపేట, కట్టపైన ఉన్న శివాలయం, చెన్నంపల్లె, తదితర శివాలయాలలో భక్తులు పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. చివరి సోమవారం కావడంతో ఆయా శివాలయాల వద్ద స్వామి పూజలు నిర్వహించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఆలయ ఆవరణలో కార్తీక దీపాలను వెలిగించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పూజారులు తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే మధ్యాహ్న సమయంలో పలుశివాలయాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీశ్రీశ్రీ అలంకార పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా కార్తీక సోమవారం

కమలాపురం, డిసెంబర్ 11ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలో వెలసిన పురరాతన శ్రీశ్రీశ్రీ అలంకాల పరమేశ్వరి దేవి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున కాయకర్పూరాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ



రామాపురం, డిసెంబరు11 ప్రభాతవార్త:

ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగే ఆడుదాం ఆంధ్ర కిట్లను ఆయా గ్రామ సర్పంచులకు మాజీ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షులు అయోద్యపురం నాగభూషణ్‌రెడ్డి, ఎంపీడీవో హైదర్‌వల్లీలు సర్పంచులకు సోమవారం కిట్లను పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు పంచాయతీ సెక్రటరీలకు ఆంధ్ర ఆడుదాం అనే కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ పరిధిలో ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడలు కార్యక్రమం జరుగుతాయన్నారు. గ్రామాల్లో ఐదు రకాల క్రీడలు అయిన క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ డబుల్స్ టీముల సంబంధించి క్రికెట్ 32 మంది, బ్యాడ్మింటన్ 4 మంది ఖోఖో 32 మంది, వాలీబాల్ 24 మంది, కబడ్డీ 24 మందిని ఏర్పాటు చేస్తారన్నారు. గ్రామ స్థాయిలో గెలిచిన వారికి మండల స్థాయిలో అనంతరం నియోజకవర్గ స్థాయిలో క్రీడలు నిర్వహిస్తారన్నారు. ఈ క్రీడల్లో మంచి ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదర్‌వల్లీ, ఈవోపీఆర్డీ ఉషారాణి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డిజిపిని రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసిన మేడా

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త



రాష్ట్ర డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సోమవారం కలిశారు. జిల్లా పర్యటనకు వచ్చిన రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసి మాట్లాడారు. దుశ్శాలువతో డిజిపిని సన్మానించారు. రాజంపేటలో డిఎస్పి కార్యాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని డిజిపికి విజ్ఞప్తి చేశారు. రాజంపేటకు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు పసుపులేటి సుధాకర్, పోలి మురళి, రామ్‌నగర్ కృష్ణారావు, నడివీధి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎమ్మెల్యే పట్టాల పంపిణీ

పుల్లంపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త

పుల్లంపేట మండలానికి చెందిన అసైన్‌మెంట్ కమిటీలో పాసైన వ్యవసాయ లబ్దిదారులకు నేడు ఎమ్మెల్యేచే పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పుల్లంపేట తహశిల్దారు నరసింహకుమార్ తెలిపారు. సోమవారం తహశిల్దారు కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వత్తలూరు, అనాసముద్రం రెవెన్యూ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది లబ్దిదారులకు ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో డిఫారాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉదయం రైల్వేకోడూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎమ్మెల్యేచే పట్టాల పంపిణీ నిర్వహించిన అనంతరం మిగిలిన పాసుపుస్తకాలు తదితర వాటిని కూడా లబ్దిదారులకు ఇస్తామని ఆయన తెలియజేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 50 మందిని ఈ రెండు రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, ఆర్ఐ, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో భక్తుల సందడి



దువ్వూరు, డిసెంబరు11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని శివాలయాల్లో చివరి కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల సందడి కనిపించింది. పాతదువ్వూరులోని శివాలయంలో ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు, పూజలు ననిర్వమించారు, నీలాపురంలోని కోనవల్లభరాయస్వామి ఆలయంలో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు. పుల్లారెడ్డిపేట, గోపలాపురం శివాలయాల్లో పూజలు నిర్వహించారు. అన్ని చోట్లా భక్తులకు అన్నదాన సౌకర్యం నిర్వాహకులు కల్పించారు.

## శ్రీయల్లమ్మ ఆలయం వద్ద వన భోజనాలు

కేవి.పల్లె, డిసెంబరు 11 ప్రభాతవార్త:

కార్తీకసోమవారం మండలంలోని గ్యారంపల్లె గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కార్తీక వన భోజనాల కోసం సమీపంలోని సోమిరెడ్డి ఫార్మ్‌యాడ్ వద్ద గల శ్రీయల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద వనభోజనాలకు వెల్లారు. అమ్మవారికి అభిషేకం చేసిన అనంతరం ఉసిరిచెట్టు, వేపచెట్టు దగ్గర కార్తీక దీపాలు వెలిగించి కేదారేశ్వర వ్రతం కథను విద్యార్థులకు తెలియజేశారు. కార్తీక మాసంలో కేదారేశ్వర వ్రతం చేయడం వల్ల అందరికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు విద్యావికాసం, ఏకాగ్రత కలుగుతుందని కోరిన కోరికలు తీరుతాయని విన్నవించారు. కేథారేశ్వరుని కథను ప్రిన్సిపాల్ చెన్నకేశవులు, డాక్టర్ రామకష్ణాంజనేయులు, విద్యార్థులకు భక్తి శ్రద్ధలతో ఆలపించారు. విద్యార్థులు ఓంకారం, పంచాక్షరి మంత్రం, ఓంనమశ్శివాయ మంత్రం జపించారు. ప్రకతి రమణీయంగా గల ప్రదేశంలో విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి ఆటల పోటీలుతో ఉల్లాసంగా గడిపారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం, మంచినీటి సౌకర్యాలు అందించిన కీర్తిశేషులు సోమిరెడ్డి కుమారుడు శ్రీరాములు రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ప్రిన్సిపాల్ చెన్నకేశవులు దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో చెన్నకేశవులు, భూపతి, రమాదేవి, రామకష్ణ, ఆంజినేయులు, శివమూర్తి, అన్నపూర్ణ, వెంకటరమణ, కొండయ్య, నరేంద్రబాబు పాల్గొన్నారు.

# అమ్మవారిశాలలో వైభవంగా కోటి దిపోత్సవం

కార్తీక దీపాలతో పోటెత్తిన మహిళలు





బద్వేలు అర్బన్ ,డిసెంబర్11 ప్రభాతవార్త :

కార్తీకమాసం పురస్కరించుకుని బద్వేలు పట్టణంలోని శ్రీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి. సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ చంద్ర శేఖర్, జాయింట్ సె క్రటరీ సురేష్‌బాబు, వైభవ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు చలమ లయ్య, వెంకటేశ్వర్లు, మరియు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షులు చింతకుం ట దనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాలలో కోటి దీపోత్సవం కార్యక్రమాని ్న కన్నుల పండువగా గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులు చన్నీటీ స్నానాలు ఆచరించి పలువురు కార్తీక దీపాలు వెలిగించి కోటి దీపోత్సవం లో స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీకమాసం సందర్భంగా చివరి సోమవారం కావున పలువురు భక్తులు విశేష సంఖ్యలో అమ్మవారి శాలలో కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటి సభ్యులు పలువురు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సురేష్‌బాబు, శేషగిరి రావు, కొలిశెట్టి రమేష్, వెంకటసుబ్బయ్య, కొప్పరపు నాగేంద్ర , వల్లంకొండు సత్యంతో పాటు చాటు కొండు సత్యనారాయణ ప్రసాద్, తులసి వెంకటసుబ్బ య్యా, పబ్బతి సత్యనారాయణ, గొల్లమందల వేణు, శ్రీధర్‌తో పాటు పలువురు కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.